క్లుప్తంగా

టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించాలి



పోణంగి లోని టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ఏలూరు (టూటౌన్): టిడ్కో ఇళ్లు పాడై పోతున్నందున లబ్ధిదారులకు వాటిని అప్పగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.రవి ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక పోణంగిలోని టిడ్కో ఇళ్లను సీపీఎం బృందం సోమవారం పరిశీలించింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ జిల్లాలో ఏలూరులో 6వేలు, నూజివీడులో 3600, జంగారెడ్డిగూడెంలో 1200 ఇళ్లు నిర్మాణాలు పూర్తయి ఉన్నాయన్నారు. వాటిని లబ్ధిదారులకు ఇవ్వకపోవడం వల్ల ఆ ఇళ్లు శిథిలావస్థకు చేరుకుంటున్నాయని పేర్కొన్నారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు అధిక వడ్డీలకు తెచ్చి డబ్బులు కట్టారని గుర్తు చేసారు. ప్రభుత్వం ఇప్పటికైన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శి పి.కిషోర్, నగర కమిటీ నాయకులు వైఎస్ కనకరావు, పార్టీ నాయకులు ఎస్ సత్యనారాయణ, జె.గోపి, లెనిన్, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ మహాసభలను విజయవంతం చేయండి



ఏలూరు మార్కెట్‌యార్డ్‌లో మహాసభల పోస్టర్ అవిష్కస్తున్న కార్మికులు

ఏలూరు రూరల్: ఈ నెల 25, 26 తేదీల్లో శ్రీకాకుళంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని పశ్చిమగోదావరి జనరల్ సెక్రటరీ వెంకట్రావ్ అన్నారు. సోమవారం ఏలూరు మార్కెట్ యార్డ్‌లో మహాసభ వాల్‌పోస్టర్ల అవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్లుగా కార్మికుల సమస్యలపై ఐఎఫ్‌టియు పెద్ద ఎత్తున పోరాటం చేసిందన్నారు. కొద్దిరోజుల్లో జరగబోయే 9వ రాష్ట్ర మహాసభల్లో కార్మికులు, కర్షకులు, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తామన్నారు. మహసభలు విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. దీనిలో భాగంగా అన్ని రంగాల ప్రజలను చైతన్య పరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

దివ్యాంగులను ఆదుకోవడం సామాజిక బాధ్యత



చర్చాగోష్టిలో మాట్లాడుతున్న సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాథర్ ఇమ్మానియేల్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): సమాజంలో ప్రత్యేక అవసరాలు కలిగిన వారిని ఆదుకోవడం సామాజిక బాధ్యత అని వారి అవసరాలు తీర్చడానికి అన్ని వర్గాలూ ముందుకు రావాలని ఏలూరు సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాథర్ టీ. ఇమ్మానియేల్ పిలుపునిచ్చారు. సోషల్ సర్వీస్ సెంటర్ ఛైర్మన్ బిషప్ పొలిమేర జయరావు ఆదేశాల మేరకు సోమవారం స్థానిక సోషల్ సర్వీస్ సెంటర్ సమావేశ మందిరంలో ఏలూరు, చింతలపూడి, లింగపాలెం, పెదవేగి, టీ. నరసాపురం మండలాల్లో కుష్టువ్యాధి, హెచ్‌ఐవీ, ప్రత్యేక అవసరాలు కలిగిన వారి కోసం పని చేస్తున్న మత కన్యలు, వారి సహాయకులు, వైద్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో చర్చాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారికి అందించడానికి వారికి మార్గనిర్దేశనం చేయడానికి ఒక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారం తీసుకుని వారి అవసరాలు తీర్చడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి అన్ని వర్గాలూ కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ సర్వీస్ సెంటర్ ద్వారా అటువంటి వ్యక్తులకు ఇప్పటికే సహాయ సహకారాలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ చర్చా గోష్టిలో అమలోద్భవి కథిడ్రల్ విచారణ గురువు ఫాథర్ మైఖేల్ ఇంజమాల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి రామ్, ఫీజియోథెరపిస్ట్ డాక్టర్ సతీష్, దంత వైద్య నిపుణుడు డాక్టర్ సుధాకర్, ఎముకల వైద్యులు డాక్టర్ కృష్ణ, ఎస్. కృపానందం, కోన తంబి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు



ఆధ్యాత్మిక ఉపన్యాసం చెబుతున్న నోరి నారాయణ మూర్తి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నగరానికి చెందిన రామకోటి విశ్వశాంతి సమాజం ఆధ్వర్యంలో జరుగుతున్న 91వ శ్రీరామకోటి మహోత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం విశేష పూజలు అనంతరం ఉదయం 7 గంటల నుంచి విశ్వశాంతి సమాజం సభ్యులు మౌనధ్యానం, భక్తిగీతాలపానలు, హరేరామ సంకీర్తనలు చేశారు. అనంతరం స్వామి వారికి సహస్రనామ పూజలు, నిత్య హోమం చేసి స్వామి వారి నిత్య కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష అలంకరణ చేశారు. సాయంత్రం 5.30 గంటలకు తెనాలికి చెందిన టీవీ విద్యాంసుడు నోరి నారాయణ మూర్తి హనుమంతు వైభవం అనే అంశంపై ఆధ్యాత్మిక ఉపన్యాసం చేశారు. అనంతరం రాత్రి 7 గంటలకు మచిలీపట్టణానికి చెందిన మడమల రాంబాబు భాగవతార్ శ్రీ కృష్ణ రాయబారం అనే అంశంపై హరికథా కాలక్షేపం చేశారు. తొలుత అర్చక స్వాములు దివాకరుని వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి కాశీ విశ్వేశ్వర శర్మ విశేష పూజలు నిర్వహించగా శ్రీరామకోటి విశ్వశాంతి సమాజం అధ్యక్షుడు గాదం శెట్టి రమేష్ ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

శనివారపుపేట కాజ్‌వే పై వంతెనను నిర్మించాలి



సీపీఎం సమావేశంలో మాట్లాడుతున్న నగర కార్యదర్శి పి.కిషోర్

ఏలూరు (టూటౌన్): ఏలూరు నుంచి శనివారపుపేట వెళ్లే మార్గంలో ఉన్న కాజ్‌వేపై వంతెనను నిర్మించాలని సీపీఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ కోరారు. స్థానిక పవరుపేటలోని సీపీఎం కార్యాలయంలో బి.సోమయ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మార్గంలో తమ్మిలేరు లోతట్టుగా ఉంటుందని అన్నారు. ప్రతి ఏటా వర్షాకాలంలో తమ్మిలేరు పొంగి రోడ్డు మునిగి, ఇటు వైపు రాకపోకలు ఆగిపోతున్నాయన్నారు. శనివారపుపేటతో పాటు దుగ్గిరాల మీదుగా ముసునూరుకు ఆర్టీసీ బస్సు ప్రయాణాలు కూగా సాగుతుంటాయని, దుగ్గిరాల డెంటల్ కాలేజీకి సైతం ఇటు నుంచే వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఇటువంటి ప్రాంతంలో గల కాజ్‌వేపై బ్రిడ్జి నిర్మాణం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. దీని నిర్మాణం చేస్తామంటూ ప్రజా ప్రతినిధులు హామీలు ఇచ్చినా ఇంత వరకూ అడుగు ముందుకు పడలేదన్నారు. వర్షాకాలం రాకముందే ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని శనివారపు పేట కాజ్‌వేపై వంతెన నిర్మాణం చేపట్టాలని కిషోర్ కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు వి.సాయిబాబు, బి.జగన్నాథరావు, కె.రామాంజనేయులు, జి.రవికిషోర్, వివిఎస్ ప్రసాద్,వైఎస్ కనకారావు, తదితరులు పాల్గొన్నారు. శనివారపుపేట కాజ్‌వేపై వంతెనను నిర్మించాలని కోరుతూ ఏలూరు కార్పొరేషన్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేశామన్నారు.

ఆక్వా చెరువుల్లో అక్రమ తవ్వకాలు ఆపాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్

ఏలూరు (టూటౌన్): ముదినేపల్లి మండలం దేవపూడి గ్రామంలో అక్రమంగా తవ్వుతున్న ఆక్వా చెరువుల పనులు ఆపాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. రైతు సంఘం, కౌలురైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో ఏలూరు ఆర్డీవోకు సోమవారం వినతి పత్రం అందజేసారు. అనంతరం స్థానిక పవరుపేటలోని అన్నే భవన్ నందు జరిగిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. ముదినేపల్లి మండలం దేవపూడిలో 500 ఎకరాల వరి పంటకు సారవంతమైన భూములు ఉన్నాయన్నారు. ఆ భూములే గ్రామంలోని కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు జీవనాధారమన్నారు. గ్రామంలోని భూస్వాములు సారవంతమైన భూములను ఆక్వా చెరువులు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అక్రమంగా తవ్విన ఆక్వా చెరువులను ధ్వంసం చేయాలని, ఇక నుంచి చెరువుల తవ్వకాలు అనుమతులు ఇవ్వవద్దని కోరారు. కౌలు రైతుల సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ఉల్లంకి నాంచారయ్య, వ్యవసాయ కార్మిక సంఘం తదితరులు పాల్గొన్నారు.

నేతల ఆశయాల సాధనకు క్రియాశీలకంగా పనిచేయాలి



మర్రపు సత్యనారాయణ, వంకినేని మల్లికార్జునరావుల వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ఏలూరు (టూటౌన్): ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఏఐటీయూసీ జిల్లా నాయకులు మర్రపు సత్యనారాయణ, వంకినేని మల్లికార్జునరావు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సీపీఐ అభివృద్ధికి ఏఐటీయూసీ, సీపీఐ కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక కొత్తపేట సెంటర్లో మర్రావు సత్యనారాయణ 21వ వర్ధంతి, వంకినేని మల్లికార్జునరావు 9వ వర్ధంతి కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు ఆయా సంఘాలకు చేసిన సేవలను గూర్చి పలువురు వక్తలు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బండి వెంకటేశ్వరరావు, కడుపు కన్నయ్య, సీపీఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కార్యదర్శి బి.రాంబాబు, కోశాధికారి గొట్టాపు భాస్కర్, ఎస్ సంజీవరావు, బట్టా మాణిక్యాలరావు, కురెళ్ల వరప్రసాద్ ,రెడ్డి శ్రీనివాస డాంగే, పొట్టేలు పెంటయ్య, గేదెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు శాశ్వత పట్టాలు మంజూరు చేయాలి

ఏలూరు (టూటౌన్): రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన బహుజన రైతులు పూర్వకాలం నుంచి ఇప్పటి వరకూ పోడు భూములు, గ్రామ కంఠ అసైన్డ్ భూములు సాగుచేసుకునే రైతులను గుర్తించి వారికి శాశ్వత పట్టాలు ఇవ్వాలని బహుజన సేన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవిప్రకాష్ కోరారు. స్థానిక ఆర్‌ఆర్‌పేటలోని సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను బహుజనులకు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జక్కం వెంకటేశ్వరరావు, లక్కపాము చంటి, పింగుల ఇదియ, పాదిలా జగజ్జీవన్, లక్కపాము అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో ప్రథమస్థానం కోసం కృషి

ద్వామా నూతన పీడీ తూతిక శ్రీనివాస విశ్వనాథ్



ఏలూరు (మెట్రో): ఉపాధి హామీ పథకంలో అడిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పిస్తూ జిల్లాను మొదటి స్థానానికి తీసుకు వెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని డ్వామా జిల్లా నూతన ప్రాజెక్టు డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ చెప్పారు. నూతనంగా ఏలూరు జిల్లాకు డ్వామా పీడీగా బదిలీపై వస్తున్న విశ్వనాథ్ సోమవారం సాక్షితో మాట్లాడారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా పనిచేస్తున్న విశ్వనాథ్ త్వరలో జిల్లా డ్వామా పీడీగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సూచనల మేరకు విధులు నిర్వహించి ఉన్నతాధికారులు, అధికారులు, నాయకుల సహకారంతో జిల్లాను ఉపాధి హామీ పథకంలో ముందుకు తీసుకువెళ్లేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. గతంలో జిల్లా పంచాయతీ అధికారిగా విధులు నిర్వహించిన నేపథ్యంలో జిల్లాపై పూర్తి అవగాహన ఉందని తెలిపారు. విశ్వనాథ్ మాజీ సైనికునిగా విధులు నిర్వహించి అనంతరం జిల్లా అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

దెందులూరు : స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సాయిబాబా ఆలయం 10వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు రవికుమార్, అర్చకుల ఆధ్వర్యంలో సాయిబాబాను వివిధ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయినామస్మరణ, ఆలయ ప్రదక్షిణ చేశారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	24	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	12	చిక్కుడు కాయలు	28
వంకాయలు (కాంతులు)	22	చామదుంపలు	36
వంకాయలు (తెలుపు)	20	ములక్కాడలు	12-15
బెండకాయలు	44	కంద	40
పచ్చిమిర్చి	22	బీట్‌రూట్	28
కాకర కాయలు	30-36	కీరా దోస	32
బీరకాయలు	40	ఫ్రెంచ్‌బీన్స్	64
బీరకాయలు (పందిరి)	50	అల్లం	70
క్యాబేజీ	16	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్	34	పాలకూర	08
దొండకాయలు	24	చుక్కకూర	08
బంగాళదుంపలు	20	తోటకూర	08
ఉల్లిపాయలు	22	గోంగూర	08
గోరుచిక్కుడు	40	పుదీనా	05
దోసకాయలు	34	బఠాణి	--
ఆనబకాయ (1)	20	క్యాప్సికమ్	56
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	30

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	31
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	31
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	43
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	32

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	18
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	27
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	20
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	28
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	27
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	24
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	09.00	4794	34
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	34
ఏలూరు - తిరుపతి	16.00	4830	25

మహిళా పోలీసుల సేవలు అభినందనీయం

బుట్టాయగూడెం (జీలుగుమిల్లి) : పోలవరం సబ్ డివిజన్ పరిధిలో గల మండలాల్లో పనిచేస్తున్న మహిళా పోలీసుల సేవలు అభినందనీయమని డీఎస్పీ లతాకుమారి అన్నారు. జీలుగుమిల్లి సబ్ డివిజన్ పరిధిలోని మహిళా పోలీసులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మహిళా పోలీసులు స్టేషన్ విధులు, మిస్సింగ్ కేసుల పరిష్కారంలో చక్కని తీరు కనబరుస్తున్నారని అన్నారు. సబ్ డివిజన్ క్రైమ్ మీటింగ్‌లు కూడా జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌లోనే నిర్వహిస్తామని చెప్పారు. దొంగతనాలు, గంజాయి రవాణా కేసులపై కూడా సమీక్షిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా బాల కార్మికులను గుర్తించి వారిని విముక్తి చేసేందుకు కూడా కృషి చేస్తున్నామని చెప్పారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలు, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

స్పందనను ప్రజలకు చేరువ చేయాలి

జంగారెడ్డిగూడెం : స్పందన కార్యక్రమం ప్రజలకు మరింత చేరువ చేసేలా అధికారులు పనిచేయాలని జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎం.ఝాన్సీ రాణి అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పందనలో వచ్చే ఫిర్యాదులను అర్థవంతంగా పరిష్కరించాలన్నారు. జిల్లా స్థాయి సమీక్ష సమయానికి పరిష్కారం కాని సమస్య ఉండకూడదన్నారు. అవసరమైతే క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కారాలు చూపాలన్నారు. సోమవారం నాటి స్పందనలో 13 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు. వీటిలో అధిక శాతం భూసంబంధిత సమ్యలే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సొసైటీ సభ్యుని కుటుంబానికి ఆర్థిక సాయం

పెదపాడు : స్థానిక విశాల పరపతి సంఘంలో సంఘ సభ్యులకు అన్నివిధాలా తోడ్పాడు అందిస్తున్నట్లు పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ తెలిపారు. మండలంలోని తోటగూడెం గ్రామంలో సొసైటీ సభ్యుడు నూకల నాంచారయ్య ఇటీవల మరణించాడు. అతని కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సహాయం సోమవారం అందించారు. సంఘం సీజీఎఫ్ నిధుల నుంచి ఈ ఆర్థిక సాయం అందిస్తున్నట్లు రాజశేఖర్ చెప్పారు. సంఘ కార్యదర్శి దుగ్గిరాల వెంకట సబ్బారావు పాల్గొన్నారు.

పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- కె కన్నాపురంలో పల్లెనిద్ర, గడపగడపకు మన ప్రభుత్వం



మహిళలకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : రాష్ట్రంలో పేదరికం లేని సమాజ నిర్మాణమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. ఆదివారం రాత్రి పెదవేగి మండలం కె.కన్నాపురంలో ప్రజలతో మమేకమై స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోనే పల్లెనిద్ర చేసి సోమవారం ఉదయం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరిస్తూ లబ్ధిదారులకు కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో అమలు కానన్ని సంక్షేమ పథకాలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే లక్ష్యంతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని అబ్బయ్యచౌదరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మరింత పక్కాగా అమలుకోసమే..

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు తీరు తెలుసుకోవడం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి తెలిపారు. ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు వారికి పథకాల ద్వారా కలుగుతున్న ప్రయోజనం తెలుసుకోమని జగనన్న పంపాడని ఆయన వెల్లడించారు. గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే విద్యార్థులతో ముచ్చటించారు. మీకు పుస్తకాలు, పెన్నులు, దుస్తులు, బూట్లు, బెల్టు, టై ఎవరు ఇచ్చారని చిన్నారులను ప్రశ్నించగా... జగన్ మామయ్య అంటూ విద్యార్థులు సమాధానం చెప్పడంతో ఎమ్మెల్యే వారిని అభినందించారు. బాగా చదువుకుని మంచి ఉద్యోగాలు సాధిం చాలని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఏ విధమైన సమస్య వచ్చినా తనకు నేరుగా తెలియజేస్తే సమస్య పరిష్కరిస్తారని ఎమ్మెల్యే గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, ఎంపీపీ తాతా రమ్యకుమార్. ముందూరు సొసైటీ అధ్యక్షుడు చెరుకూరి ప్రసాదరావు, సప్పా మోహనమురళి, ముస్సె శ్రీను, బలుసు మునికుమార్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ మేకా లక్ష్మణరావు, మండల సచివాలయాల కన్వీనర్ కేశన సతీష్, బొల్లి లక్ష్మణరావు, మారగాని సత్యనారాయణ, కట్టా నాగరాజు, ముత్యాల గణపతి, చినాల సత్యనారాయణ, కమ్మిలి నాగేంద్ర, మారగాని రామకృష్ణ, కమ్మిలి వెంకటరత్నం, చిలుకూరి రాంబాబు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి



తహశీల్దార్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

దెందులూరు : సమిష్టిగా కృషి చేస్తే సమాజంలో సాధించలేనిది ఏదీ లేదని తహశీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య, ఎంపీడీఓ ఏబీపీవీ లక్ష్మి అన్నారు. సోమవారం ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకలను దేశమంతా జరుపుకుంటున్న తరుణంలో కుష్టువ్యాధిరహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. కుష్టి వ్యాధి సోకినవారిపట్ల ఎలాంటి వివక్షత లేకుండా ప్రేమతో వారిని ఆదరించాలన్నారు. తొలుత మండల అధికారులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కావ్య, ఏఈపీఆర్ రవీంద్రనాథ్ చౌదరి, ఏపీఎం వేణుగోపాల్, ఏపీఓ దశరధ రాంజీ, డిప్యూటీ తహసీల్దార్ ప్రియ, వైద్య సిబ్బంది మహేష్, రమేష్ ఉన్నారు.

రీ సర్వేతో భూ సమస్యలకు చెక్

పెదవేగి : రీ సర్వేతో దీర్ఘకాలిక భూసమస్యలకు చెక్ పెట్టడం జరుగుతుందని తహసీల్దార్ ఎస్.నాగరాజు అన్నారు. జగనన్న భూ హక్కు భూ రక్షణలో భాగంగా, పెదవేగి గ్రామంలో మంగళవారం రీసర్వే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండలంలో సుమారు 15 రోజుల పాటు డ్రోన్ ఫ్లై కార్యక్రమం జరుగుతుందని జీసీపీ టీం కోఆర్డినేటర్ బ్రహ్మారెడ్డి వివరించారు. కార్యక్రమంలో మండల సర్వేయరు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.